# మారుమనస్సు

చంద్రుపట్ల రామారావుగారు

విశాల భర్తృగృహం ప్రవేశించి నాలుగేళ్లయింది. ఐతే, పాపం ఆమె అనాఘ్రాతపుష్పంలా ఉండిపోయింది. కారణం, భర్తకు ఆమెపై గలిగిన అసహ్యాభావమే.

విశ్వేశ్వరరావుకు మేనమామకూతురు విశాల. అతనికి చిన్నప్పటినుంచీ కృత్రిమసౌందర్యం అంటె పిపాసహెచ్చు. నవనాగరికతా వాతావరణంలో పెరిగాడు. ఇప్పుడు నవనాగరికుల కితగాడు మొనగాడు. అందుకు తగిన భావాలూ—ఆశయాలూను.

అనగా, విశాల సౌందర్యవిహీన అని కాదు. చామంతి అందమైనదీ కాదూ! ఐతే, సెంకిసముందు తలవాల్చ వలిసిందేగా. మరి చామంతిలో ఉన్న మధురపరిమళగోచులు సెంకిసలో ఎక్కడ! అలాగే విశాలసౌందర్యం వేశ్యాంగనసౌందర్యానికి లొంచ్చు. తస్మాత్, విశ్వేశ్వరరావు విశాలయెడల విముఖుడు. "ఒక తుమ్మెద అనేక పుష్పాలమీద వాలొచ్చు" అని అతని సిద్ధాంతం. ఒక పుష్పం మీద అనేక తుమ్మెదలు వాలడం అత నెరుగడులా వుంది.

నిర్మలము, పవిత్రమునైన హృదయంతో ప్రణయరసాస్వాదనకి చాతకిలా తహతహలాడిపోతోంది, విశాల. విశాలమై అందాలుకురిసే ఆమె లోచనాల్లో నిర్మలమైన వెలుగు ఇప్పుడులేదు. తృష్ణ—ఆపగాని తృష్ణమాత్రమే ఆ కనులలో ప్రస్ఫుటమౌతోంది. తన అర్ధశరీరంనుంచి శీతలాతిశీతలమైన ఒక్క అమృతస్పర్శకోసం—హృదయతాపాన్ని అణచే ఒక్క హాసజ్యోత్స్నామయూఖంకోసం ఆనందలోకాలకు దారిచూపే ఒక్క ప్రణయావలోకనంకోసం పరితపించిపోతోంది. కాని, నానాటికి ధర్మపత్నికి ఉండే జన్మహక్కు నిరంకుశంగా అణచివేయబడుతోంది. ఇంతకంటె స్త్రీకి దుర్భరమైనబాధ ఉండదు. ఈ ఘాతతో విశాల లేతహృదయం కుమిలి కుమిలి పోతోంది.

విశ్వేశ్వరరావు చివరకు వేశ్యాలయిండ్లలో శీతాలోక చిలుకలలా అలంకరించుకొనేవారి కృత్రిమసౌందర్యంలో తెచ్చిపెట్టుకొనే ఆ అలతినవ్వులలో ఆనందము బకులు మైకంకలిగించే ఆ ప్రేమప్రకటనల్లో నిరపరాధులకు సంకెలలు తగిలించే అభ్యాసజనితములైన ఆ వికృతపుటొయారములలో మునిగి తేలుతూ తన్నుతాను మరచిపోయాడు. విటశలభాలను భస్మీకరించే ఆ మదవతుల వాలుకన్నుల్లోని ప్రకాశం ప్రళయాగ్నిచ్ఛటలని తెలుసుకోలేక ప్రేమజ్యోతి అని భ్రమసిపోతున్నాడు. పోనీండి. రాత్రింబగళ్లు వేశ్యావాడలలోనే అతని నివాసం.

ఇక్కడ గృహంలో ఏకాకినిగా శిథిలమైన హృదయంతో విరహరవాస్యావమానంతో క్రుళ్లుతూ రోదనం చేస్తోంది, విశాల. యౌవనప్రాగల్భ్యంవల్ల పొంగి మిసమిసలాడే ఆమె అవయవాలు వాడి, కృశించి పోయాయి. ముఖంలో ఆతరళిమా లేదు ఆ సౌకుమార్యమూ లేదు. దైన్యం కాపురేసుకొని ఉంది.

## ౨

రోజులు గడిచిపోయాయి. ఇప్పుడు విశాల వియోగిని కాదు, యోగిని. చివరకు అత్తవారింట పట్టెడు మెతుకే కరువై, పుట్టినింటికి చక్కావచ్చింది.

సుశీల విశాలకు చిన్ననాటి చెలిమికత్తె. ఒకరికొరకొకళ్లు ప్రాణాలువిడుస్తారు. సుశీల విగతభర్తృక—విశాలప్రోషితభర్తృక. సరి. ఇరువురూ సమానదుఃఖితలే, కొద్దిపాటి వ్యత్యాసంతో. విశాల హృదయాన్ని తెరిచి తన దుఃఖాన్ని అంతా ఆమె ముందు వెళ్లపోసుకుంది. సుశీల ఆదరపూర్వకంగా వింది. తన జీవితం ఎప్పటికైనా ఆనందపథాల్లో నడుస్తుందా అని వాపోయింది విశాల. ప్రశాంతంగా యోచించింది సుశీల, కాస్సేపు.

"నేను చెప్పినట్లల్లా ప్రవర్తించావా, స్వల్పకాలంలోనే నిన్ను నీ భర్తలో ఐక్యంచేసేస్తాను" అంది సుశీల.

విశాల, "నువ్వు ఏదిచేయమంటే అది చేస్తా" నని చేతిలో చేయివేసింది, ఆతురతగా.

"సరే, అలా అయితే కాగితం, కలం తీసుకురా నేను చెప్పినట్టు వ్రాయి."

## 3

విశ్వేశ్వరరావు ఇప్పుడు మదరాసులో మకాం. మధురం అనే వేశ్యవాళిల్లో బందాయై, ఆమెకి వినమ్రుడైపోయాడు. దినాలుగడచిన కొలదీ, అతని ఐశ్వర్యమున్నూ అతనికి తెలియకుండానే హారతి కర్పూరంలాగ హరించిపోతోంది.

మధ్యాహ్నం పన్నెండయింది. విశ్వేశ్వరం సోఫాలో పడుకొని, ఎదురుగా నిలుచుని తమలపాకులు చిలకలు చుట్టుతున్న మధురం సౌందర్య మధువుని రెండుకళ్లా త్రాగేస్తున్నాడు. అంతలో వీధితలుపుదగ్గిర పిలిచినట్టయింది. మధురం గబగబా క్రిందకిదిగి వెళ్లి రెండు నిమిషాల్లో తిరిగొచ్చింది. అదో తరహా వలపుమైకంలో ఉన్న విశ్వేశ్వరం, "చదువు" అన్నాడు సోఫాలో వెనుకకు జేరగిలబడి. మధురం చదువడం ప్రారంభించింది.

"మహారాజశ్రీ విశ్వేశ్వరరావుగారికి విశాల నమస్కారములు. మనకు తెలియని అజ్ఞాతావస్థలో మనల నిరువుర్నీ అల్పమైనప్రణయరజ్జువుతో బంధించారు మన పెద్దలు. దాన్ని మీరు సునాయాసంగా త్రెంచుకొని, ఒక్క పెట్టుగా రెక్కలు విప్పుకొని వేశ్యవాడకు కెగిరిపోయారు. నేను భరించలేని అవమానదుఃఖంతో చాలకాలం మీ ఎడబాటును సహించాను. ఇక సహించలేను. నేటితో మీరు ధర్మపత్నినైన నాయెడల చూపిన నిరాదరణకి ప్రతిక్రియ ప్రారంభమౌతోంది.

రెండుదినాల్లో నేను తిరిగి వివాహం చేసుకొంటున్నాను. ఎందుకు ఆశ్చర్యం! దమయంతి ఏ అధికారంతో పునః స్వయంవరాన్ని ప్రకటించిందో అలాటిధర్మమే నాపునర్వివాహానికిన్నీ. ధర్మశాస్త్రం స్త్రీలకు పురుషులతో సమానమైన హక్కులనే ప్రసాదించకపోలేదు. పురుషుల నిరంకుశప్రవర్తనకి కులకాంతలొంగిఉండడం ఎప్పటికీ కుదరదు. "అష్టవర్షాన్యాపేక్షేత, బ్రాహ్మణీ ప్రోషితంపతి, అప్రసూతాతు చత్వారి పరతోన్యంసమాశ్రయేత్." అనే అధికారంతో నేను పునర్వివాహాన్ని తలపెట్టాను. న్యాయస్థానం నా ఈవ్రతాన్ని భంగపరచగల దనుకొంటున్నారేమో! అది వృథాఆశ.

ఇకమీరు

"పడిగము తమ్ములం బుమియు పల్లవకోటికినోరు? జేణియుం
గడిసవగంబు,......లచ్చరచ్చసా
విడియెద, యూరువుల్ గడిమి వాతి యనంటులు,
మో విరజ్జి గిజ్జిడి"

అయిన వేశ్యాంగనతో సుఖించండి.

శలవు

విశాలం.

## 4

విశాలచూపిన సాహసానికి ఒక్కపెట్టుగా మండిపోయాడు విశ్వేశ్వరం; కానైతే, అచిరకాలంలోనే శాంతించాడు. తనజీవితపథం నిష్కంటకమైందని ఏదో సమాధానంపడ్డాడు.

విశ్వేశ్వరం కాపురమున్న మేడకు ఎదురుగా ఓ తెలుగు జమీందారుగారి సుందర భవనముంది. తరుచుగా అది అద్దెకివ్వబడుతుంది. ఒకరోజున ఆభవనంలోనికి ఓ తరుణవయస్కుడు తనభార్యతో కాపురానికి ప్రవేశించాడు. విశ్వేశ్వరం వారిని చూడడంకలిగింది. అతని భార్యచక్కటిదే అనుకొన్నాడు. రెండుమూడుపర్యాయములు చూడగా ఆమె విశాలఅని తెలుసుకొన్నాడు. ఆరిపోయిన క్రోధాగ్ని ఒక్కసారిగా ప్రజ్వరిల్లింది. "ఎదురురొమ్ముమీద కుంపటిలాగ నాముందుఏమిటీసొద!" అనుకున్నాడు. "నన్ను అవమానపరచాలనే దురుద్దేశంతో ఇక్కడికిచేరింది"దని నిశ్చయించుకొన్నాడు.

ప్రతిరోజూ ఆనూతనదంపతులు సాయంత్రంపడగానే బీచికిషికారు వెళ్ళడం—వెన్నెలలోతనకళ్ళయెదుట ఉద్యానంలో విహరిస్తూఉండడం చూచిన

కాలదీ విశ్వేశ్వరానికి అరికాలుమంట నెత్తికెక్కుతోంది.

రెండు రోజులనుంచి ముసురుపట్టింది. ఆరోజున కుంభవృష్టికురుస్తూంది. నాలుగయింది. అప్పటికే చీకట్లు ముసురుకొంటున్నాయి విశ్వేశ్వరం కిటికీ తలుపులు తెరచి వీధివైపు చూశాడు. అతని భుజంమీద తలపెట్టి మధురం నిలబడింది. "తుపానువట్టింది పట్నమంతా జలమయమైపోయింది." అన్నాడు విశ్వేశ్వరం. మధురం ఈమాట వినిపించుకోలేదు. ఎదురుగా విశాలఉన్నహర్మ్యం వైపు నిశ్చలంగా చూస్తూంది. "ఏమిటిచూస్తున్నావు." అన్నాడు.
"అలా చూడండి"

విశ్వేశ్వరం చూశాడు. కళ్ళు జేగురుముద్దలైపోయాయి శరీరం ఒక్కసారిగా ఒణికింది. "మీరెందుకలాఅవుతారు." అంది మధురం. విశాల భర్త కౌగిలిలోమంచు గడ్డలాగ కరిగిపోతోంది. ఇరువురు ఐక్యమైపోయారు. "దాంపత్యంఅంటే అలాఉండాలి." అంది మధురం, నవ్వుతూ.

ఈ మాటశూలంలాగు విశ్వేశ్వరం హృదయంలో గసుక్కున నాటుకుంది. తిరిగి ఆవైపుచూశాడు, తీక్షణంగా. కిటికీలోనుంచి విశాలఆమెభర్త స్పష్టంగాకనిపిస్తున్నారు.

విశ్వేశ్వర్రావు ఉగ్రుడై, గబగబా మెట్లుదిగి నడిచి విశాలభవనంలో ప్రవేశించాడు. తాను ఏమి చేస్తున్నది అతనికి తెలియదు. తటాలున మేడెక్కి విశాలభర్తపైకి లంఘించాడు అతను కోపంతో "ఎవరునువ్వుపో. అవతలకి." అన్నాడు రూక్షంగా "మిమ్మల్నిద్దర్నీ హతమారుస్తా;నరుకుతా." అంటూ విశ్వేశ్వరం అతన్ని పట్టుకున్నాడు అతిప్రయాస మీద అతను విడిపించుకొన్నాడు. ఈపెనుగులాటలో విశ్వేశ్వరం అతను పురుషుడుకాడని గ్రహించాడు. అతను గదిలోనికిపోయి స్త్రీగామారి తిరిగివొచ్చాడు విశ్వేశ్వరం నిలువునీరైపోయాడు. ఆమె సుశీల. "ఆడవాళ్ళమీదకి యుద్ధానికి బయలుదేరడంలో మీరుసింహం" అంది, నవ్వుతూ, సుశీల. లజ్జతో విశ్వేశ్వరం పాతాళానికి క్రుంగిపోయినట్లయింది. విశాల చేయిపట్టుకొని "నన్ను క్షమించు తగినట్లు బుద్ధిచెప్పావు." అన్నాడు.

---

# త్రిమూర్తిస్తుతి

శ్రీమతి అవధానుల పార్వతీదేవిగారు

చ. అనుదిన మాత్మయందు భవదంఘ్రి సరోరుహయుగ్మ మెంతునో
వనజభవాది సర్వసురవందిత దివ్యపదాంబుజాతయా
ననజిత పూర్ణచంద్ర కరుణాభరణా మహనీయమూర్తియో
సనకసనందనాది మునిసన్నుత దీనశరణ్యయీశ్వరా.

చ. నిరతము నీదునామమును నిశ్చలభక్తి స్మరింతు నిందిరా
వర సురరాజనీలమణివర్ణ జగద్భరితా ప్రమేయయో
నరసఖ దుష్టరాక్షసవినాశకరోత్సుక దీనురాలనన్ .
గిరమను రక్తిబ్రోవుము శుకాది మునిస్తుత దేవకీసుతా.

చ. అనవరతంబు నాహృదయమందున నిల్పెద నీదుమూర్తినో
వనరుహగర్భలోక పరిపాలక శ్రీనుతహంసవాహనా
ఘనదురితాపహార యనఘా కరుణాకర నీకు మ్రొక్కెదన్
నను కృపజూడవే నిగమనాథ పితామహ భారతీపతీ.